క్లుప్తంగా

మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలి


మొక్కలను పరిశీలిస్తున్న కమిషనర్ రమేశ్

సుల్తానాబాద్: వనమహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలో మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాల్సిన అవసరం సిబ్బందిపై ఉందని మున్సిపల్ కమిషనర్ రమేశ్ ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న మార్కండేయ కాలనీ నర్సరీని గురువారం ఆయన సందర్శించారు. మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్, సెక్షన్ ఇన్‌చార్జి రాజు, వార్డు ఆఫీసర్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు

వర్షం నీరు నిల్వకుండా చర్యలు

మెయిన్ రోడ్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ శానిటేషన్ సిబ్బందికి సూచనలు చేశారు. మెయిన్ రోడ్ వెంట వార్డుల్లోని పారిశుధ్య పనులను గురువారం అధికారులు పరిశీలించారు. జెడ్పీ హెచ్‌ఎస్ బాయ్స్, మార్కండేయకాలనీలో ఉన్న ఎస్సీ బీసీ హాస్టల్‌ను సందర్శించారు.

నేడు చలో సెక్రటేరియట్

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేశ్, సాగర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న యువసేన సభ్యులు

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన నగునూరి అనిల్ వైద్యం కోసం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గురువారం రూ.86వేలు అనిల్ తండ్రి నర్సయ్యకు అందజేశారు. అనిల్‌కు ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టగా శస్త్ర చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతల సాయం కోరుతున్నారు. ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు సోషల్ మీడియా ద్వారా సేకరించిన డబ్బులను అనిల్‌కు అందజేశారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీశ్, వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, మచ్చగిరి రాము, గన్నవరపు రవి, మల్యాల శేఖర్, కోలేటి సతీశ్, మదూరి చందు, మోర ప్రశాంత్, కమ్మగోని అనిల్, తూండ్ల శ్రీనివాస్, నరేశ్, రాజు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కమాన్‌పూర్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీఒక్కరు పని చేయాలని పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల సునీల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం నూతన కమిటీని నియమించారు. కమిటీ మండల ఉపాధ్యక్షులుగా బర్ల సదానందం, బుదార్థి శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, పిల్లి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శులుగా పంతకాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యాంసుందర్, కార్యదర్శులుగా మోర ప్రశాంత్, ఇరుగురాళ్ల శ్రీనివాస్, అగ్గి శ్రావణ్‌ను నియమించారు. మండల అధ్యక్షుడు కొయ్యడ సతీశ్, మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, మల్లారపు అరుణ్, మట్ట శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ కమిటీ నియామకం

మంథని: బీజేపీ మంథని పట్టణ కమిటీని గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియమించారు. పట్టణ ఉపాధ్యక్షుడిగా ఆకుల అరుణ్, దాసరి శ్రవణ్, బొల్లంపల్లి లక్ష్మణ్, శ్రీరామోజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులుగా సామల అశోక్, ఎడ్ల సాగర్, కార్యదర్శులుగా పార్వతి విష్ణు, మాచిడి శ్రీధర్, వేల్పుల సత్యం, దూడపాక రోజా ఎన్నికయ్యారు. కోశాధికారిగా వొడ్నాల శ్రీనివాసును నియమించినట్లు పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ తెలిపారు. జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఖర్గే సభ విజయవంతం చేయండి

రామగుండం: కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లో జైబాబు, జైబీం, జై సంవిధాన్‌లో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ కోరారు. అంతర్గాం మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెంద్రు హన్మాన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్ జలీల్, రాకేశ్, చందు, మహేశ్ పాల్గొన్నారు.

పూడిక తీయక.. ఫాగింగ్ చేయక

- విజృంభిస్తున్న దోమలు.. పొంచి ఉన్న రోగాల భయం
- గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం
- పట్టించుకోని అధికారులు


ధర్మారంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

ధర్మారం: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రధానంగా ఫాగింగ్, కాలువల్లో దోమల మందు పిచికారీ చేయడంపై ఆయా గ్రామాల్లో అధికారులు దృష్టిసారించడం లేదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించకపోవటంతో దోమల బెడద పెరిగింది. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు.

పూడిక తీయకపోవడంతో..

ప్రధానంగా ఆయా గ్రామాల్లోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త ఎప్పటికప్పుడు తొలగించకపోవటంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరంతా చిన్న చిన్న డ్రైనేజీల్లోకి వస్తుంటాయి. ఈ డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో చెత్త, పూడిక నిండి మురుగు నీరంతా ఇళ్ల సమీపంలో నిలుస్తోంది. దీంతో చుట్టు పక్కల ప్రజలు దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్నారు.

ఫాగింగ్ మరిచిన అధికారులు..

ఏటా వర్షాకాలం సమీపించే ముందు గ్రామాల్లో డ్రైనేజీలను శుభ్రం చేసి, క్రిమిసంహారక మందు చల్లేవారు. దీంతో పాటు విధిగా ఫాగింగ్ చేసేవారు. ఈ ఏడాది ఇంత వరకు క్రిమిసంహారక మందులు చల్లడం, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యం పట్టించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆయిల్‌బాల్స్‌తో దోమల నివారణకు చర్యలు

గ్రామంలో పారిశుధ్య లోపం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. దోమల నివారణకు డ్రైనేజీల్లో త్వరలోనే ఆయిల్‌బాల్స్ వేయిస్తాం. దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకుంటాం.
– రవీందర్, కార్యదర్శి, ధర్మారం

కాళేశ్వరం స్కాంపై సమగ్ర విచారణ జరిపించాలి


మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

ధర్మారం: కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన స్కాంపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. భూభారతి పేరుతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన సదస్సులతో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, పెద్దపల్లి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, రాచకొండ యాదగిరిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య, నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ తాడ్వాయి రాంగోపాల్‌రెడ్డి, నాయకులు మెడవేని శ్రీనివాస్, సందనవేని లక్ష్మణ్, లడ్డు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలం కేంద్రంలోని గౌతమిబుద్ధ ఫంక్షన్ హాల్‌లో కేంద్ర ప్రభుత్వం 11ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ అమృతకాల్ కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, గుజ్జుల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరిక

మండల కేంద్రానికి చెందిన దేవి రాజలింగయ్య బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరారు. నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తప్పుల్లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలి


మాట్లాడుతున్న ఆర్డీవో సురేశ్

కమాన్‌పూర్: తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని మంథని ఆర్డీవో సురేశ్ అన్నారు. మండలంలోని లింగాల రైతువేదికలో గురువారం మండలంలోని బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ బీఎల్‌వోలు ప్రతీ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలో ఉన్న వారి వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, చనిపోయిన వారి పేర్లు ఓటరు లిస్టు నుంచి తొలగించాలని ఆదేశించారు. ఊరు విడిచివెళ్లిన వారి పేర్లను తొలగించాలని సూచించారు. 18ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, ట్రైనర్ మేరుగు రాజమౌళి, ఆర్ఐ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీశ్, జూనియర్ అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు.

ఏఐ గ్రాండ్ ఛాలెంజ్‌లో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లిరూరల్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) గ్రాండ్ ఛాలెంజ్ పోటీల్లో పెద్దపల్లి ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చూపారు. హైదరాబాద్‌లో ప్రభుత్వం, నాస్కాం సంయుక్తంగా నిర్వహించిన ఛాలెంజ్ టాప్-3 సొల్యూషన్స్‌లో ట్రినిటి విద్యార్థులు ప్రతిభ చాటారని విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. పెద్దపల్లిలో గురువారం మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రతిభ చూపిన రాహుల్, వైష్ణవి, మాహీజబీన్‌ను అభినందించారు. ప్రాజెక్టుకు దిశానిర్దేశం చేసిన ప్రొఫెసర్ సమ్మయ్య, అశోక్‌కుమార్, అశోక్‌ను సత్కరించారు. ప్రిన్సిపాల్ మణిగణేశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• విద్యార్థులకు అవగాహన

గోదావరిఖనిటౌన్: స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు గురువారం షీటీమ్ సభ్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. షీటీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేశ్, హెచ్‌ఎం సూర్యదేవర జ్యోతి పాల్గొన్నారు.

• రోడ్డుకు మరమ్మతు

ముత్తారం: మండలంలోని పోతారంలో బురదమయమైన రోడ్డును గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ట్రాక్టర్‌తో చదును చేయించారు. వర్షానికి నడవలేని స్థితిలో బురదగా మారిన రోడ్డుపై మొరం పోసి, ట్రాక్టర్ చదును చేయడంతో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్ర మల్లయ్య, నెత్తెట్ల కిరణ్, భారత లక్ష్మి కొమురయ్య, బత్తుల మల్లయ్య, ఇట్టం గట్టయ్య, వల్లెపు మొగిళి, నర్రె ఓదెలు పాల్గొన్నారు.

• ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మంథని: మున్సిపల్ పరిధిలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోయినిపేట లక్ష్మీదేవి అలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం కులపెద్దలుగా అట్టెం రాజు, సుంకరి జగదీశ్వర్, పోతరవేణి నడిపి రాజును ఎన్నుకున్నారు. అకౌంటెంట్‌గా రాచకొండ రాజేందర్, రికార్డు అసిస్టెంట్‌గా జడిగల రామును నియమించారు. వన

• వనమహోత్సవం పనుల పరిశీలన

ఓదెల: మండలంలోని ఉప్పరపల్లె, కొలనూర్ గ్రామాల్లో వనమహోత్సవం పనులను ఏపీడీ సత్యనారాయణ, ఎంపీడీవో జి.తిరుపతి గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో మొక్కలను నాటేందుకు గుంతలు తీయాలని సూచించారు. కార్యదర్శి శ్రీనివాస్, నాగరాజు ఉన్నారు.

• గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖనిటౌన్: గురుకులాల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీశ్ కోరారు. హైదరాబాద్‌లోని మసబ్‌ట్యాంక్ గురుకుల కార్యాలయంలో గురుకుల అడిషనల్ సెక్రటరీ బి.గీత, జాయింట్ సెక్రటరీ శుక్రునాయక్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

• మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

సుల్తానాబాద్: ఇటీవల బాధ్యతలు స్వీకరరించిన కమిషనర్ రమేశ్‌ను గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సన్మానించారు. ఓబీసీ జిల్లా కార్యదర్శి చిట్టవేని సదయ్య, ఉపాధ్యక్షులు ఎనగందుల సతీశ్, గజబీంకర్ పవన్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, కార్యదర్శి వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

• సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

రామగిరి: సైబర్ నేరాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.శ్రీనివాస్ సూచించారు. మండలంలోని బేగంపేటలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.

• జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: హైదరాబాద్‌లో 4న కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీలో గురువారం ఐదు డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

• నేడు ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ఆర్యవైశ్యభవన్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రాంకిషన్, సత్యనారాయణ, మహేందర్‌రావు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. శస్త్రచికిత్సలు అవసరమున్న వారిని గుర్తించి ఉచితంగానే రేకుర్తిలో ఆపరేషన్ చేయిస్తామన్నారు.

• దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కొమ్ము మధునయ్య పిలుపునిచ్చారు. ఓపెన్ కాస్ట్ గని కార్మికులలో కలిసి సమ్మె ప్రాముఖ్యతను వివరించారు. దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాల కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

• నర్సాపూర్‌లో చోరీ

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్‌కు చెందిన కేశినేని ముత్తమ్మ అనే వృద్ధురాలి మెడలోని పుస్తెలు, చెవి కమ్మలు, చేతి కడియాలు, ఇంట్లో ఉన్న రూ.10వేల నగదును గురువారం గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో వారు వ్యవసాయ పనులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేరని గ్రహించి దొంగతనానికి పాల్పడినట్లు కుటుంసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిందే

గోదావరిఖని: దేశవ్యాప్తంగా ఈనెల9న నిర్వహించే సమ్మె విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆర్జీ-1 ఏరియా జీడీకే-5 ఓసీపీలో గురువారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జేఏసీ సంఘాల నాయకులు సదానందం, మెండె శ్రీనివాస్, కె.విశ్వనాథ్, మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, మాదన మహేశ్, బోగ సతీశ్‌బాబు, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, చంద తిరుపతి, పర్లపెల్లి రామస్వామి, గంద్ర దామోదర్‌రావు, ఆంజనేయులు, బేబి శ్రీను, జనగామ శ్రీను పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్ళపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వామి మాట్లాడుతూ విద్యార్థులు మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షీటీం గురించి విద్యార్థులకు వివరించారు. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే డయల్ 100కి సమాచారం అందించాలన్నారు. కానిస్టేబుల్ సురేశ్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు జారీచేయాలి

సుల్తానాబాద్: సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేసేలా చొరవ తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు కోరారు. హైదరాబాద్‌లోని బేగంపేట్ విశాఖ టవర్స్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. రిటైర్డ్ బొగ్గు గని కార్మికులు, ఉద్యోగులకు పెన్షన్, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేలా చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఈనెల 21 నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

బృహత్ వారాహిదేవి గుప్త అవతారం


మంగళహారతి ఇస్తున్న భక్తులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని సాంబశివాలయంలో శ్రీవారాహిదేవి గుప్త నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం బృహత్ వారాహిదేవి గుప్త అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. 8వరోజు మంగళహారతి, నిమ్మకాయ దీపాలు, ముత్యాల హారతి, అల్లం గారెలు, తేనె, బాదం, దానిమ్మకాయలు, గన్నేరు, కదంబ పుష్పాలు, గోల్డ్ సిల్వర్ కలర్ చీరతో అమ్మవారిని అలంకరించారు. పూజల అనంతరం భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పూజారి రమేశ్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సింగరేణి వార్తలు

కేంద్ర మంత్రిని కలిసిన సింగరేణి అధికారులు


సమస్యలు వివరిస్తున్న సింగరేణి అధికారులు

గోదావరిఖని: కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని గురువారం సింగరేణి అధికారులు హైదరాబాద్‌లో కలిశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో సమానంగా సింగరేణి అధికారులకు వేతనాలు చెల్లించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో అధికారుల సంఘం నాయకులు డి.సాహు, లక్ష్మీపతిగౌడ్, పొనుగోటి శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్ ఉన్నారు.

సింగరేణి ఉద్యోగుల పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తాం


మాట్లాడుతున్న సీఎంపీఎఫ్ కమిషనర్ హరిపచౌరి, జీఎం వెంకటయ్య

గోదావరిఖని: సింగరేణి ఉద్యోగుల పెండింగ్ సీఎంపీఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని సీఎంపీఎఫ్ రీజినల్ లేబర్‌కమిషనర్ హరిపచౌరి పేర్కొన్నారు. గురువారం ఆర్జీ--2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జీఎం వెంకటయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సీఎంపీఎఫ్ నంబర్ అలాట్, ఉద్యోగ విరమణ పొందిన వారికి క్లయిమ్స్ చెల్లించడం పూర్తి చేయడంలో సహకరించాలని కోరారు. సీఎంపీఎఫ్ లావాదేవీలు సీకేర్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయన్నారు. రీజినల్ రెండో కమిషనర్ కె.గోవర్ధన్, ఆర్జీ-2 ఎస్ఓటూ జీఎం రాముడు, డీజీఎం పర్సన్ అరవిందరావు, ఫైనాన్స్ మేనేజర్ తిరుపరెడ్డి పాల్గొన్నారు.

జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు

రామగిరి: సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు అందిస్తామని సీఎంపీఎఫ్ రీజియన్ కమిషనర్లు హరి పచౌరి, గోవర్ధన్ తెలిపారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ప్రయాస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఎంపీఎఫ్ లావాదేవీలన్నీ సీకేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, సీనియర్ పీవో రాజేశం, సీనియర్ అకౌంట్స్ అధికారి శిరీష, సీఎంపీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక శక్తిని దోచుకోవడానికే కొత్త లేబర్ కోడ్‌లు


మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని: కార్మిక శక్తిని దోచుకోవడానే కొత్త లేబర్‌కోడ్‌లు ప్రవేశపెట్టారని హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్‌అహ్మద్ విమర్శించారు. ఆర్జీ-1 ఏరియా జీడీకే-1వ గనిపై గురువారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కార్మికులతో పాటు ఆఫీసర్ అసోసియేషన్ సమ్మెకు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు ఐ.కృష్ణ, రాములు, దామోదర్‌రెడ్డి, పోగుల శేఖర్, నరేశ్, మాతంగి రాయమల్లు, రామచందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, దబ్బెట సతీశ్, ఎస్.ప్రసాద్, రాజనర్సు, సంతోష్, ఎం.కొమరయ్య, ఎం.రామస్వామి, శ్రీధర్, మల్లేశ్, పోచమల్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి


మాట్లాడుతున్న చిలుక శంకర్

జ్యోతినగర్: కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలను పరిరక్షించి, కార్మిక వర్గానికి న్యాయ చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ ప్రశ్నించారు. ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచి కార్యదర్శి బుచ్చన్న అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నా డిమాండ్‌తో 9న నిర్వహించే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు జి.కుమార్, ఆర్.రాయమల్లు, రవీందర్, సుధాకర్, సత్యం పాల్గొన్నారు.

నైనీ బ్లాక్‌కు బలవంతంగా పంపొద్దు

గోదావరిఖని: సింగరేణి కార్మికులను నైనీబ్లాక్‌కు బలవంతంగా పంపొద్దని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒడిషాలోని నైనీ బ్లాక్‌కు సింగరేణి కార్మికులు, ఉద్యోగులను బలవంతంగా పంపడంతో వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయన్నారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం పాల్గొన్నారు.

క్వార్టర్ల కౌన్సెలింగ్

గోదావరిఖని: సింగరేణి అధికారుల క్వార్టర్ల కౌన్సెలింగ్ గురువారం నిర్వహించారు. ఆర్జీ-2, 3, ఏఎల్పీ అధికారులకు కౌన్సెలింగ్ చేపట్టగా 31 క్వార్టర్లకు గాను 40మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు 33మంది హాజరయ్యారు. వీరిలో 19మంది అధికారులు క్వార్టర్లు తీసుకున్నారు. ఎస్‌వోటూ జీఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవిందరావు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలి


స్టిక్కర్ అతికిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రాంనగర్ ప్రాంతంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టర్, స్టిక్కర్లను డిప్యూటీ కమిషనర్ విడుదల చేశారు. స్వయంగా ఇంటింటికీ స్టిక్కర్లను అతికించారు. పాత మున్సిపల్ కార్యాలయం పక్కనున్న వాటర్ ట్యాంక్ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ వార్డు అధికారులతోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రియదర్శిని, శమంతకమణి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతీక


పరిసరాలను శుభ్రం చేస్తున్న సంధ్యారాణి

జ్యోతినగర్: దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు అని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు రోడ్‌లోని పోచమ్మ దేవాలయంలో గురువారం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని నాయకులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆలయాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. బీజేపీ ఎన్టీపీసీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్, సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, సిలువేరి అంజి, సంజీవ్, ఈదునూరి చిరంజీవి, శ్రీకాంత్, సంపత్, సంతోష్, దేవేందర్, అంజయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.